# భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

**- అత్యధిక సంఖ్య లో పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు**





ఇబ్రహీంపట్నం, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని శనివారం రోజు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ఎదురుగా ఖానాపూర్ ధగ్గర ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతు బీజేపీకి కార్యకర్తలే ప్రాణమని పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న పనులు, లక్ష్యాలను ప్రతీ ఇంటికి చేర్చడానికి కార్యకర్తలు కృషిచేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావటం ఖాయం అని ప్రతిఒక్కరు కూడా అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందనే భయం కేసీఆర్ కుటుంబానికి కలుగుతున్నదన్నారు.మోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. నియంత కెసిఆర్ ప్రభుత్వాని గద్దే ధింపుతా మని ఇబ్రహీంపట్నంలో ఈసారి బిజెపి జెండా ఎగురవేస్తామని అన్నారు.

ఈ యొక్క కార్యక్రమంలో మండల మున్సిపాలిటీ అద్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు,పార్టీ కార్యకర్తలు, తధితరులు పాల్గొన్నారు.

# బీర్లను గెలిపించాలని ప్రచారంలో పాల్గొన్న కర్ణాటక ఎమ్మెల్యే





రాజాపేట, నవంబర్ 04(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలిపించాలని కోరుతూ శనివారం రాజాపేట మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి కర్ణాటక ఎమ్మెల్యే ఆర్కే పాటిల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా హాజరై కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలతో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల ముఖ్య సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, బుడిగే పెంటయ్య గౌడ్, నెమిలే కేదారి, కాలే సుమలత, రంగ నరేష్, కత్తుల అంజిరెడ్డి, బత్తిని పాండు, కల్లెం పాండు, డొంకిన వెంకటేశం, సుధాకర్ మరియు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జాన్ పాడు రోడ్డు వెడల్పు అక్రమాలను అరికట్టాలి

**- సిపిఐ విజ్ఞప్తి**



నేరేడుచర్ల, నవంబర్ 04(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల లోని జాన్ పాడు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేయాలని సిపిఐ జిల్లా నాయకుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. జాన్ పహాడ్ రోడ్డు సెంటర్ నుంచి అటు 33 ఫీట్లు ఇటు33 ఫీట్లు మేర రోడ్డు వెడల్పు చేయాలని మునిసిపల్ పాలకవర్గంతో పాటు స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు అన్ని రాజకీయ పార్టీలు మరియు అన్ని వ్యాపార వర్గాల వారు సమ్మతిం చినారని, కానీ కొంతమేరకు అదేవిధంగా నిర్మాణం జరిగినప్పటికీ బంగారం కొట్లకు వెళ్ళే రోడ్డులో ఒకపక్క 33 ఫీట్లు తీసి మరో పక్క కేవలం 29 ఫీట్లు మాత్రమే తీశారని ఇది ఎంతవరకు సమంజసం అని, డ్రైనేజ్ కోసం గుంతలు తీసి వారాలు, నెలలు గడుస్తున్నప్పటికీ ఎందుకు కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాడని, కొంతమంది దగ్గర లంచాలు తీసుకున్న ఒక వ్యక్తి వల్ల ఈ అవకతవకలు జరిగినట్లు వార్తలు వస్తున్నాయి అని, తక్షణమే అట్టి వ్యక్తి వారి డబ్బులు తిరిగి ఇచ్చివేయాలని, రెండువైపులా సమానంగా 33 ఫీట్ రోడ్డు తీయకపోతే సిపిఐ మరియు ఇతర రాజకీయ పక్షాలతో పాటు వివిధ ఆర్గనైజేషన్ వారిని కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, ఈ రోడ్డు కాంట్రాక్టర్ వెంటనే ఎలాంటి పక్షపాత వైఖరి లేకుండా ప్రవర్తించాలని, మునిసిపల్ కమిషనర్ కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి పాత్రికేయుల సమక్షంలో రోడ్డు అటువైపు ఇటువైపు కొలిచి సమన్యాయం చేయాలని, అర్ధరాత్రి పూట నిర్మాణం చేపట్టే ఆలోచనలో కాంట్రాక్ట్ ఉన్నట్టు తెలుస్తోందని అదే జరిగితే తీవ్ర పరిణామాలు చవి చూడవలసి వస్తోంది ఆయన హెచ్చరించారు. తక్షణమే సెంటర్ నుంచి 33 ఫీట్లు కొలిచి ఎలాంటి పక్షపాత వైఖరి అవలంబించకుండా తక్షణమే నిర్మాణం పూర్తి చేయాలని సిపిఐ ఎంఎల్ హుజూర్నగర్ నియోజకవర్గ కన్వీనర్ వాస పల్లయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పతల నరసింహారావు, మరియమ్మ, మట్టమ్మ, తదితరులు డిమాండ్ చేశారు.

# ఇదేనా సిరిసిల్ల మోడల్ స్కూల్...ఇదేనా సిరిసిల్ల అభివృద్ధి









రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, నవంబర్ 04(తీన్మార్ న్యూస్): సిరిసిల్ల లో అభివృద్ధి చేసిన ఘనత అని చెప్పుకుంటున్న కేటీఆర్ సిరిసిల్ల లలో ప్లాస్టిక్ కవర్లతో బీసీ బాలుర గురుకుల పాఠశాలలో భవనం కి పూర్తి స్థాయిలో గోడలు లేక ప్లాస్టిక్ కవర్లు కట్టి నడిపిస్తున్న దుస్థితి ఏర్పడుతుంది. ఈ సందర్బంగా ఎబివిపి రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ కేటీఆర్ సొంత నియోజకవర్గంలో విద్యార్థులు చలికి బిక్కు బిక్కుమంటూ వర్ష కాలంలో వర్షం నీళ్లు రావడంతో నిద్ర లేని రాత్రులు గడుపుతున్న దీని దుస్థితిలో విద్యార్థులు ఉన్నారు. కేసీఆర్, కేటీఆర్ లేదా వారి కేసీఆర్ మనవడు పెద్దూరు గురుకులాలో ఒక్క రోజు నిద్ర చేస్తే విద్యార్థులు బాధ తెలుస్తుంది. రాష్ట్రములో జిల్లాలో గురుకులలను సంక్షేమ హాస్టల్స్ గొప్పగా ఉన్నాయంటూ గప్పాలు చెప్పుకుంటున్న కేసీఆర్ కేటీఆర్ బిఆర్ఎస్ నాయకులు పెద్దూర్ గురుకలా పరిస్థితికి ఎం సమాధానం చెప్తారు? రాష్ట్రంలోని గురుకులాలకు పక్క భవనాలు లేక ఆహారం లో పురుగులు మెరిగేలా భోజనం చేస్తూ ఫుడ్ ఫాయిజాన్ తరచు జరుగుతున్న పట్టించుకోకుండా, కేసీఆర్, కేటీఆర్ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. ఇదే ఘటనలు కేసీఆర్ కుటుంబం లో జరుగుతే విద్యార్థులు బాధలు తెలుస్తాయి. రాష్ట్రములో గురుకులాలు సంక్షేమ హాస్టల్స్ జైలు కన్నా హీనంగా ఉన్నాయి ఖైదీలా కానీ దారుణంగా ఆహారం ఉంటుంది. వెంటనే గురుకుల మరియు హాస్టల్స్ సమస్యలు పరిష్కారం చేయాలి లేని పక్షంలో కేటిఆర్ ని, బిఆర్ఎస్ నాయకులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ఏబీవీపీ రాష్ట హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లోపెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట లో బీఆర్ఎస్ కు ఊహించని షాక్

**- బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ లో చేరిన మండల అధ్యక్షుడు, సర్పంచులు**

**- 60 వేల మెజార్టీతో గెలుపు ఖాయం బీర్ల**





రాజపేట, నవంబర్ 04(తీన్మార్ న్యూస్): ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ రాజపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాకు తగిలింది. రాజకీయ పార్టీలో ఎప్పటికప్పుడు సమీకరణలు మారిపోతూ, రసవత్తరంగా తయారవుతున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, మండలంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్, రాజాపేట సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, రైతుబంధు సమితి మండల కన్వీనర్ గౌటే లక్ష్మణ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. వీరితో పాటు మాజీ ఎంపీపీ పులి సత్య నారాయణ,మాజీ సర్పంచ్ అంకతి బాలయ్య, కనకయ్య మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 400 మంది శనివారం ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని, అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామని, ఆలేరు నియోజకవర్గంలో 60 వేల మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్, రాపోలు లక్ష్మారెడ్డి, గౌర బక్కయ్య, మరియు కాంగ్రెస్పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో వలసల జోరు

**- మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరికలు**






వనపర్తి టౌన్, నవంబర్ 04(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు 300 మంది మంత్రి నివాస గృహం వద్ద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని చింతల హనుమాన్ దేవాలయం నుండి రామాలయం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నేనవత్ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో పెద్ద గూడెం తండాకు చెందిన 5 మంది, చందాపురం గ్రామానికి చెందిన మద్దిలేట్టి రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీఎస్పీ నుండి 43 మంది, రేవల్లి మండలం పరిధిలోని గౌరీదేవిపల్లి గ్రామానికి చెందిన 30 మంది నాయకులు మంత్రి నివాస గృహం వద్ద రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

# వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చిన్నారెడ్డి

- ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న పార్టీ శ్రేణులు
- ప్రచారంలోని పాల్గొన్న జిల్లేల చిన్న రెడ్డి తనయుడు రాష్ట్ర కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి





వనపర్తి టౌన్, నవంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డినీ గెలిపించాలని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పెద్ద కుమారుడు జిల్లెల ఆదిత్య రెడ్డి ఇంటింటి ప్రచారంలో దూకుడు పెంచారు. ఈ కార్యక్రమంలోని జిల్లెల ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో మర్రికుంటలో ఇంటింటి ప్రచారం చేస్తూ వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాము అన్నారు. అవి మహాలక్ష్మి మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు 500 కే గ్యాస్ సిలిండర్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా ప్రతి ఏటా 15000 రైతులు కౌలు రైతులకు 12000 వ్యవసాయ కూలీలకు వరి పంటకు 500 బోనస్, గృహజ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం 5 లక్షల ఉద్యమకారులకు 250 చదరపు గజాలు ఇంటి స్థలం, యువ వికాసం విద్యార్థులకు 5 లక్షలు విద్యా భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత 4000 నెలవారి పింఛన్ 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా అమలు చేస్తాం, గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఇంద్రమ్మ ఇల్లు ఇచ్చినాము కావున ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఎమ్మటే కచ్చితంగా ఇస్తాం అని డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి మీడియా ముందు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, మాజీ ఉపసర్పంచ్ చీర్ల జనార్ధన్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, పెబ్బేర్ మండల అధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి బాబా, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, దిలీప్ ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు చరణ్, నాగార్జున, ఆల్తా నసీర్ ముఖిద్, పాషా హమీద్, బిక్కుమీయా చీర్ల మన్నెంకొండ, నాగరాజు, ఆంజనేయులు, నాగ కొమ్ముటిల్లు శ్రీను రాము ఉదయ్ అంజి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల ఐడిఎల్ ఫ్యాక్టరీలో పేలుడు

- **త్రుటిలో తప్పిన పెను ప్రమాదం.!**
- **నిర్లక్ష్యంగా....యాజమాన్యం పర్యవేక్షణ.!**
- **సమాధానం దాటవేస్తున్న యజమాన్యం.!**
- **విజువల్స్ బయటికి రనివ్వని వైనం**
- **ఎటువంటి ప్రాణహని జరగలేదని అంటున్న యాజమాన్యం**
- **పలు రకాల అనుమానాలు వ్యక్తం**










నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 04(తీన్మార్ న్యూస్): జిల్లాలోని చిట్యాల ఐడీఎల్ కంపెనీలో గ్యాస్ పైప్ లికేజీ వల్ల తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణం అని చెప్పవచ్చు. ఈ లీకేజీ, పేలుడు లో దట్టమైన పోగలతో మంటల విధంగా కంపెనీ పరిసర ప్రాంతాలలో పొగలు విస్తరించి పోయాయి. లోపల జరిగిన ప్రమాదం గురించి మీడియా కి ఎటువంటి అనుమతి ఇవ్వకుండా జరిగిన సంఘటన విజువల్స్ నీ బయటికి రానివ్వకుండా కాపాడుకున్నారు. ఈ ఘటనలో ఏమైనా ప్రాణహని జరిగిందా...లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఘటన విషయమై కంపెనీ ఇంఛార్జి నరేందర్ రెడ్డి ను వివరణ కోరగా కంపెనీలో బ్లాసింగ్ జరిందని సమాచారం వచ్చింది అని అడుగగా బ్లాస్టింగ్ కాదు, ఎయిర్ కంప్రెసర్ వల్ల కంప్రెసర్ ట్యాంక్ పేలింది. దాని వల్ల సౌండ్ వచ్చింది. డేలిటివ్ యాసిడ్ కావున బయటికి వెళ్ళేటప్పుడు ఎయిర్ ప్రెషర్ తోటి పెలిందని, ఈ ఘటనలో ఎవరికి ఏమీ జరగలేదని, ఆ సెక్షన్ లో పని చేసే వారి విషయం అడుగగా అక్కడి సెక్షన్ లో ఎవరు లేరని, పని చేయడం లేదని బదులిచ్చారు. ఈ ఘటన ఏ సమస్య వలన జరిగిందని కోరగా కంప్రెసర్ ఎయిర్ ను చుసుకొక పోవడం వల్ల జరిగి ఉండవచ్చని, టెక్నికల్ గా వారు చూస్తున్నారని, అక్కడ వారు అనుమానం తోటి బయటికి వచ్చినట్టు కొంత మేర సమాచారం తెలిపారు. అక్కడ జరిగిన సంఘటన కి సంబందించి విజువల్స్ అడుగగా సమాచారం దాటవేశారు. పూర్తి వివరాలు అడుగగా పంపిస్తాము అని చెప్పి వదిలేశారు. ఈ ఘటనలో ఏమీ జరగలేదు అనే సమాధానం తప్ప పూర్తి సమాచారం బయటికి రానివ్వడం లేదు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

